18 వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
మంగళవారం
26-08-2025
పేజీలు: 02

# ఖైరతాబాద్ గణపతి వద్ద భారీ బందోబస్తు

ప్రతిరోజూ లక్ష నుంచి రెండు లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ గణపతి వద్దకు వస్తుంటారు. ఇక వారాంతపు రోజులైన శని, ఆదివారాల్లో ఈ సంఖ్య 3 నుంచి 5 లక్షల వరకు ఉంటుంది. ఈసారి ఇంతకు మించి భక్తులు వస్తారనే అంచనాల నేపథ్యంలో ఖైరతాబాద్ గణపతి వద్ద పోలీసులు ఎప్పుడూ లేనంత బందోబస్తును నిర్వహించనున్నారు. ఈ విషయమై సైఫాబాద్ ఏసీపీ ఆర్. సంజయ్‌కుమార్ వివరాలను మీడియా ప్రతినిధులకు వెల్లడించారు.ఇక్కడ ఆరుగురు డీఎస్పీలు, 23 మంది ఇన్‌స్పెక్టర్లు, 52 మంది ఎస్‌ఐలు, 150 మంది కానిస్టేబుళ్లు, 50 మంది మహిళా కానిస్టేబుళ్లు, 22 ప్లటూన్ల సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ తరచుగా డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేస్తాయని, 60 సీసీ కెమెరాల ద్వారా భక్తుల భద్రతను సమీక్షిస్తామని తెలిపారు. అన్ని మార్గాల్లో డోర్ ఫ్రేం, హ్యాండ్ మెటల్ డిటెక్టర్లతో భక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకే దర్శనానికి అనుమతి ఉంటుందన్నారు. భక్తులు విలువైన ఆభరణాలను, వస్తువులను తీసుకొని రాకూడదని తెలిపారు. ఉత్సవ కమిటీల ప్రతినిధులు అతిథులు, వీఐపీలను సాధ్యమైనంత వరకు ఉదయం నుంచి మధ్యాహ్నంలోపే వచ్చేలా ఆహ్వానించాలని కోరారు.

100 మంది ప్రైవేట్ సెక్యూరిటీ..

ఉత్సవ కమిటీ తరఫున 100 మంది ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిని తమకు అందించాలని పోలీసులు కోరారు. తమ సిబ్బందికి అదనంగా వారి సేవలను 3 షిఫ్టుల్లో వాడుకుంటామని, మొత్తం 100 మందిని తమకు అప్పగిస్తే వారికి పోలీసు అధికారులు అవసరం మేరకు వినియోగించుకుంటారని ఏసీపీ సంజయ్ కుమార్ తెలిపారు.









## పూజలు అందుకోకుండానే గంగమ్మ ఒడికి వినాయకుడు

గణేష్ ఉత్సవాలు ప్రారంభం కాకముందే ఓ బొజ్జగణపతి హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం అయ్యాడు. దోమల్‌గూడ ప్రాంతానికి చెందిన కొందరు యువకులు ఓ అపార్ట్‌మెంట్‌లో వినాయక విగ్రహం ప్రతిష్ఠించేందుకు సోమవారం ఘట్‌కేసర్‌లో గణేష్ విగ్రహాన్ని కొనుగోలు చేశారు. ఓ వాహనంలో ఆ భారీ విగ్రహాన్ని మండపానికి తీసుకొస్తున్నారు. ఈ క్రమంలో హిమాయత్‌నగర్‌లోని వీధి నం.5లో మూల మలుపు వద్ద కేబుల్ వైరుకు తగలడంతో గణనాథుడు వాహనంపై నుంచి కింద పడిపోయాడు. దీంతో విగ్రహం కొంత ధ్వంసమైంది. దీంతో నిర్వాహకులు ధ్వంసమైన వినాయకుడి విగ్రహాన్ని పీపుల్స్ ప్లాజా వద్ద క్రేన్ సహాయంతో నిమజ్జనం చేశారు. కాగా, ఈ ఘటనలో వాహనంపైన ఉన్న బీహార్‌కు చెందిన గోల్‌మార్(25) అనే యువకుడు కిందపడిపోవడంతో అతని ఎడమ కాలుకు బలమైన దెబ్బలు తగిలాయి.

## హాట్‌గా కాజల్

తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అవసరంలేని హీరోయిన్ కాజల్ అగర్వాల్. మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత ఒక్కో సినిమాతో విజయాన్ని అందుకుంటూ తన క్రేజ్ మరింత పెంచుకుంటూ వచ్చింది. తక్కువ సమయంలోనే స్టార్ హీరోస్ అందరి సరసన నటించి మెప్పించింది. ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్, అల్లు అర్జున్ వంటి స్టార్ హీరోలకు జోడిగా కనిపించింది. తక్కువ సమయంలోనే నటిగా ఓ రేంజ్ క్రేజ్ సొంతం చేసుకున్న కాజల్.. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే తన ప్రియుడు గౌతమ్ కిచ్లూను పెళ్లి చేసుకుని సినిమాలకు బ్రేక్ తీసుకుంది. ఈ దంపతులకు బాబు నీల్ కిచ్లూ జన్మించిన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉన్న కాజల్.. ఇప్పుడు సరైన అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. కెరీర్ ఫుల్ స్వింగ్ లో ఉన్న సమయంలోనే పెళ్లి చేసుకుని సినిమాలకు బ్రేక్ ఇచ్చిన కాజల్.. ఇప్పుడు రీఎంట్రీలో సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. గతేడాది భగవంత్ కేసరి సినిమాలో నటించింది. ఆ తర్వాత లేడీ ఓరియెంటెడ్ డ్రామా సత్య మూవీలో నటించింది. ఇవే కాకుండా ఇండియన్ 2 చిత్రంలోనూ కనిపించింది. అయితే పెళ్లి తర్వాత కాజల్ నటించిన సినిమాలు అంతగా హిట్ కాలేదు. దీంతో ఈ బ్యూటీకి అంతగా అవకాశాలు కూడా రావడం లేదు.



## మయన్మార్‌లో భూకంపం

మయన్మార్‌లో మరోసారి భూకంపం సంభవించింది. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 25 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది. ఈ భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే, దీని తీవ్రత తక్కువ స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. కాగా, ఈ ఏడాది మార్చిలో మయన్మార్‌ను అత్యంత శక్తిమంతమైన భూకంపం కుదిపేసిన విషయం తెలిసిందే. మార్చి 28న మధ్యాహ్నం నిమిషాల వ్యవధిలోనే 7.7, 6.3 తీవ్రతతో భూమి కంపించింది. ఈ ప్రకంపనలకు రోడ్లు, వంతెనలు, ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ విపత్తులో దాదాపు 4 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. ఈ భూకంపం ధాటికి పొరుగున ఉన్న థాయ్‌లాండ్‌లోనూ ప్రకంపనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రెడ్



క్రాస్ అండ్ రెడ్ క్రెసెంట్ సొసైటీస్ ప్రకారం.. ఈ ప్రకృతి విపత్తు కారణంగా దాదాపు 200,000 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇక మధ్య మయన్మార్‌లోని కొన్ని ప్రాంతాలు ప్రతిరోజూ కుదుపులకు గురవుతున్నాయి. ఇక భారత్-మయన్మార్ సరిహద్దుల్లోనూ వరుస భూకంపాలు సంభవించాయి. జూన్ 10వ తేదీన 36 గంటల్లో ఏకంగా ఆరుసార్లు భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.8 నుంచి 4.5 మధ్య నమోదైంది. ఈ ప్రకంపనల ధాటికి ఈశాన్య రాష్ట్రాలు కూడా వణికిపోయాయి.



## నేడు, రేపు భారీ వర్షాలు

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మంగళ, బుధవారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రుతుపవన ప్రభావంతో మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో భారీ వానలు కురుస్తాయని వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఆ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇతర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులతో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, వరంగల్, భూపాలపల్లి, పెద్దపల్లి, మంచిర్యాల, ఆదిలాబాద్, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

## సరికొత్త ఇండియన్ మోటార్ సైకిల్స్ వచ్చేశాయ్

భారత మార్కెట్లో 2025లో ఇండియన్ మోటార్‌సైకిల్స్ కొత్తగా Scout రేంజ్ను లాంచ్ చేసింది. ఈ రేంజ్ ధర ₹12.99 లక్షలకు (ఎక్స్-షోరూమ్) ప్రారంభమవుతూ, మొత్తం ఏనిమిది మోడళ్లు— Scout Sixty Bobber, Sport Scout Sixty, Scout Sixty Classic, Scout Bobber, Scout Classic, Sport Scout, 101 Scout, Super Scout—ను అందుబాటులోకి తెచ్చింది.Scout Sixty కుటుంబం (Scout Sixty Classic, Scout Sixty Bobber, Sport Scout Sixty) 999cc SpeedPlus లిక్విడ్-కూల్డ్ V-Twin ఇంజిన్తో పనిచేస్తుంది, ఇది 85 bhp విద్యుత్, 87 Nm టార్క్ను అందిస్తుంది మరియు 5-స్పీడ్ గేర్‌బాక్స్తో ఉంటుంది . మరింత శక్తివంతమైన Scout క్లాసిక్ శ్రేణిలో, 1,250cc SpeedPlus V-Twin ఇంజిన్ ఉంటుంది (Scout Classic, Scout Bobber, Sport Scout, Super Scout, 101 Scout మోడల్స్), ఇది 105 bhp / 108 Nm సామర్థ్యంతో పనిచేస్తుంది, కాగా ప్రత్యేకంగా 101 Scout మోడల్ 111 bhp / 109 Nm అందిస్తుంది. Scout Sixty మోడల్స్‌లో లభించే స్టాండర్డ్ వెర్షన్లో LED లైటింగ్, డిజిటల్-అనలాగ్ క్లస్టర్, డ్యూయల్-చానెల్ ABS వంటి ఫీచర్స్ ఉంటాయి; Limited క్రూయిజ్ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్, రైడ్ మోడ్స్, USB ఛార్జర్ లభ్యమవుతాయి. అంతేకాకుండా, Limited + Tech వేరియంట్ (1250cc మోడల్స్‌కు) ఫుల్-కలర్ TFT స్క్రీన్, కీలెస్ ఇగ్నిషన్, Bluetooth కనెక్టివిటీ, టర్న్-బై-టర్న్ నావిగేషన్ వంటి ఆధునిక టెక్ ఫీచర్స్ కూడా కలిగివుంటాయి. వేరియంట్‌లో వాహనాన్ని మరింత స్మార్టుగా మార్చే





## మీరాబాయికి గోల్డ్

భారత స్టార్ వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను తన పునరాగమనాన్ని ఘనంగా చాటిచెప్పింది. గాయం కారణంగా ఏడాది పాటు ఆటకు దూరంగా ఉన్న చాను.. అహ్మదాబాద్‌లో జరిగిన కామన్‌వెల్త్ చాంపియన్‌షిప్స్‌లో బంగారు పతకం గెలిచి సత్తాచాటింది. మహిళల 48 కిలోల విభాగంలో ఆమె.. 193 కిలోలు (స్నాచ్ 84కి.+ క్లీన్ అండ్ జెర్క్ 109 కి.) ఎత్తి పసిడిని ముద్దాడింది. స్నాచ్ విభాగంలో తొలి ప్రయత్నంలోనే 84 కిలోలు ఎత్తిన ఈ టోక్యో ఒలింపిక్ రజత విజేత.. ఆ తర్వాత కుడి మోకాలు ఇబ్బందిపెట్టడంతో తర్వాత ప్రయత్నాల్లో సఫలం కాలేకపోయింది. ఇక క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో మొదటి ప్రయత్నంలో 105 కిలోలను ఎత్తిన ఆమె.. దానిని 109 కి. వరకు పెంచగలిగింది. కామన్‌వెల్త్ చాంపియన్‌షిప్స్‌లో ఇదో (193 కి.) రికార్డు. మలేషియాకు చెందిన హెన్రీ (161 కి.) రజతం గెలుచుకోగా వేల్స్ అమ్మాయి నికోల్ రాబర్ట్స్ (150 కి.) కాంస్యం నెగ్గింది. ఇవే పోటీల జూనియ ర్ కేటగిరలో భారత్‌కు చెందిన సౌమ్య దల్వి స్వర్ణం గెలిచింది.

సూర్య EVENING EDITION 4PM
www.suryaa.com



# వికటించిన మధ్యాహ్న భోజనం

నిజామాబాద్ జి ల్లా, బిచ్కుంద మండల, శెట్లూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రా థమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి పలువు రు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయాన్ని ఉపాధ్యాయులు ఎంఈఓకి తెలపడంతో వెంటనే విద్యార్థులను బిచ్కుంద ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, చికిత్సలు చే యించారు. మొత్తం 44 మంది విద్యార్థులకు గాను సుమా రు 21 మంది విద్యార్థులు వాంతులు చేసుకుని అస్వస్థతకు గురికావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జుక్కల్ మాజీ ఎంఎల్ఎ హన్మంత్ షిండే బిచ్కుంద ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంలో పురుగులు, కలుషిత నీరు తాగడం వల్ల జరిగినట్లు విద్యార్థుల త ల్లిదండ్రులు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. మంచి బియ్యం సరఫరా చేయాలని మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డికి సబ్ కలెక్టర్ ఆదేశించారు. తాగునీరు రోజు వారీగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా కుదుటపడేవరకు చికిత్సలు నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హ న్మంత్ షిండే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్సలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వేణు గోపాల్, ఎంపీడీవో గోపాల కృష్ణ, ఎస్సై మోహన్ రెడ్డి, డిప్యూటి తహసీల్దార్ భరత్, డాక్టర్ రాజు, నాయకులు బొమ్మల లక్ష్మణ్, నాల్చెర్ రాజు, బస్వరాజ్ పటేల్, తదితరులున్నారు.

# ఓట్ చోరీతోనే బిజెపి గెలుపు



రాష్ట్రం లో కాంగ్రెస్‌కు పోటీ ఏ పార్టీ లేదని, ప్రతిపక్షం అం తకన్నా లేదని పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. వరంగల్ జిల్లా, ఇల్లందు నుండి వర్ధన్నపేట వరకు పిసిసి చీఫ్‌తోపాటు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, స్థానిక ఎంఎల్ఎ నాగరాజు ఆధ్వర్యంలో జనహిత పాదయాత్ర జరిగింది. సోమవా రం రాత్రి జరిగిన పార్టీ జనహిత పాదయాత్ర సభ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కవిత, — కెటిఆర్ పంచాయితీ తెగేసరికి మరో పదేళ్లు పడుతుందని, గడిచిన పదేళ్లు మో సం చేసిన కెసిఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చున్నారని అ న్నారు. దోచుకున్న సొమ్ము బయటకు తీయమం టే వారు సుప్రీంకోర్టుకు వెళ్లారని మండిపడ్డారు. వాళ్ళు రాజకీయంగా ఉండరని ఎద్దేవా చేశారు. వ చ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ వంద సీట్లు గెలుస్తుందని, ఇ దే వర్ధన్నపేట గడ్డపై విజయోత్సవ సంబరాలు జరుపుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఏ ర్పాటు చేసిన సభలో మహేశ్ కుమార్ గౌ డ్ మాట్లాడుతూ.. దొంగ ఓట్లపై ప్రశ్నిస్తే ఇసి బిజెకికి వత్తాసు పలుకుతోందన్నారు. ఆదివారం తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని, తెలంగాణలో గెలిచి న 8 మంది బిజెపి ఎంపిల గెలుపు పట్ల తమకు అ నుమానం ఉందన్నారు. తెలంగాణలో ఓట్ల దొంగిలింపు జరిగిందనే ఆరోపణలు చేస్తే తనపై విమర్శ లు చేస్తున్నారని మండిపడ్డారు. ఎలక్షన్ కమిషన్ ఆ ఫ్ ఇండియా స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ, కానీ బిజెపికి వత్తాసు పలుకుతోందని ఆరోపించారు. మహారాష్ట్రలో ఓటు వేసిన వారు నిజామాబాద్‌లో కూడా వేశారని ఆరోపించారు.




# ఈనెల 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 30వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు డెసిషన్ తీసుకుంది. మొత్తం 5 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. జస్టిస్ చంద్రఘోష్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అందిన కాళేశ్వరం కమిషన్ నివేదికను సభలో ప్రవేశపెట్టనున్నారు. మరో వైపు బీసీ రిజర్వేషన్లపై కూడా అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం చర్చ జరపనుంది. ఈ క్రమంలో సభ్యుల సమావేశాల అనంతరం కాళేశ్వరంపై తదుపరి చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోనున్నట్లు సమాచారం. అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందు ఈ నెల 29న రాష్ట్ర మంత్రి వర్గం సమావేశం కానుంది.

# రేబీస్ సోకిందనే అనుమానంతో వివాహిత ఆత్మహత్య



మహబూబ్‌నగర్ పట్టణంలో కొత్తగంజ్ ప్రాంతంలో అనురాగ్, అక్షర(3) అనే ఇద్దరు పిల్లలతో నివసిస్తున్న నరేష్, యశోద(36) దంపతులుఇంటి ఆవరణలో పల్లీలు, డ్రైఫ్రూట్స్ ఆరబెట్టినప్పుడు వీధికుక్కలు ఎంగిలి చేశాయని, వాటినే తిరిగి వంటలో వాడినప్పటినుండి ఇంట్లో అనారోగ్య సమస్యలు మొదలయ్యాయని తెలిపిన భర్త నరేష్. రేబీస్ టీకాలతో పాటు ఇతర వైద్యం కూడా చేయించామని, చర్మ వ్యాధుల కారణంగా తన భార్య తీవ్ర మనోవేదనకు గురైందని తెలిపిన భర్త . ఈ క్రమంలో సోమవారం ఉదయం భర్త ఉద్యోగానికి వెళ్లిన అనంతరం, భర్త కొడుకు మందులు వాడుతూ జాగ్రత్తగా ఉండాలని గోడ మీద రాసి ఉరివేసుకున్న యశోద . ఉదయం 10 గంటలకు ఇంటికి ఫోన్ చేయగా, ఫోన్ ఎత్తి అమ్మ బెడ్రూమ్ నుండి బయటకు రావడంలేదని తెలిపిన కొడుకు అనురాగ్. పక్కింటి మహిళకు ఫోన్ చేసి విషయం చెప్పడంతో, ఇంట్లోకి వెళ్లి చూడగా అప్పటికే తల్లి, కూతుళ్లు చనిపోయినట్టుగా గుర్తించిన మహిళ . యశోద తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.



# భద్రాచలంలో దారుణం.. 17 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం!

భద్రాచలంలో ఓ 17 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచార ఘటన కలకలం రేపుతోంది. ఆ బాలికను ఆటోలో తీసుకెళ్లి అత్యాచారం చేసినట్లు తెలుస్తోంది. బాధితురాలు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన గిరిజన బాలికగా పోలీసులు గుర్తించారు. ఆ బాలిక తన బంధువుల ఇంటికి వెళ్లేందుకు శనివారం చర్ల మండల కేంద్రానికి వచ్చింది. అక్కడ వాజేడు ప్రాంతానికి వెళ్లేందుకు ఆటో ఎక్కిన సమయంలో అందులో ఉన్న ఇతర డ్రైవర్లు ఆమెకు కూల్‌డ్రింగ్‌లో మత్తుమందు కలిపి ఇచ్చి ఈ దారుణానికి పాల్పడినట్లు సమాచారం. పోలీసులు ఘటనపై విచారణ చేస్తున్నారు.



# ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ ఇంట్లో ఈడీ తనిఖీలు

ఆమ్ ఆద్మీ పార్టీ నేత సౌరభ్ భరద్వాజ్ ఇంట్లో ఇవాళ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనిఖీలు నిర్వహిస్తోంది. ఢిల్లీ ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న సమయంలో చేపట్టిన హాస్పిటల్స్ నిర్మాణాల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు అనుమానిస్తున్నారు. దేశ రాజధానిలో కనీసం 12 ప్రదేశాల్లో సోదాలు జరుగుతున్నాయి. హాస్పిటల్ నిర్మాణ స్కామ్ సుమారు 5,590 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. 2018-2019 మధ్య కాలంలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం 5590 కోట్లతో సుమారు 24 ఆస్పత్రుల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఐసీయూ ఆస్పత్రులను ఆరు నెలల్లోగా పూర్తి చేయాలని నిర్దేశించారు. కానీ మూడేళ్ల తర్వాత కూడా పనులు పూర్తి కాలేదు. ఇప్పటి వరకు 800 కోట్లు ఖర్చు చేసినా.. కేవలం 50 శాతం వర్క్ మాత్రమే పూర్తి అయ్యింది. ఎల్ఎన్జేపీ ఆస్పత్రి ఖర్చు 488 కోట్ల నుంచి 1135 కోట్లకు పెరిగినట్లు నివేదికలో తెలుస్తోంది. అనేక ప్రదేశాల్లో ఎటువంటి అనుమతి లేకుండానే నిర్మాణ పనులు చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. కాంట్రాక్టర్ల పాత్ర కూడా అనుమానాలు వస్తున్నాయి. హాస్పిటల్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ 2016 నుంచి పెండింగ్‌లో ఉన్నది. ఇదే కేసులో భరద్వాజ్‌తో పాటు ఆప్ నేత సత్యేంద్ర జైన్‌ను కూడా విచారిస్తున్నారు.

# బై-ఎలక్షన్: పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ పై ECI నిర్ణయం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్‌పై రాజకీయ పార్టీలతో జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ ఈ రోజు (సోమవారం) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో 79 కొత్త పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించామని తెలిపారు. గతంలో ఉన్న 329 పోలింగ్ స్టేషన్లను 408కి పెంచే యోచనలో ఉన్నట్టు చెప్పారు. అలాగే, పోలింగ్ లొకేషన్ల సంఖ్యను 132 నుండి 145కి పెంచనున్నామని వెల్లడించారు. ఈ ప్రతిపాదిత మార్పులపై అభ్యంతరాలుంటే, రేపు (మంగళవారం) సాయంత్రం లోపు తెలియజేయాలని పార్టీ ప్రతినిధులను ఆహ్వానించారు. రేషనలైజేషన్ రిపోర్ట్‌ను ఈనెల 28వ తేదీ లోపు కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించాల్సి ఉందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు తక్షణమే బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను సమర్పించాలని కోరారు.జనవరి నుంచి ఆగస్టు 15వ తేదీ వరకు మొత్తం 19,237 ఓటరు దరఖాస్తులు అందగా, వీటిలో 3,767 దరఖాస్తులను నిరాకరించినట్లు తెలిపారు.





# రేపే ఓటీటీలోకి కింగ్డమ్




జూలై 31న థియేటర్లకు వచ్చి మిశ్రమ స్పందనను తెచ్చుకున్న చిత్రం కింగ్డమ్. చాన్నాళ్లుగా విజయం కోసం ఎదురు చూస్తున్న విజయ్ దేవరకొండ ఎన్నో ఆశలతో చేసిన ఈ చిత్రం ప్రేక్షకులకు అశించినంత వినోదం పంచలేక పోయింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మించగా జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించాడు. సత్యదేవ్, భాగ్యశ్రీ భోర్సే, వెంకిటేశ్ కీలక పాత్రల్లో నటించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించాడు.తన అన్న కోసం మరో దశాబ్దం నుంచి ఎదురు చూస్తున్న, వెతుకుతున్న కానిస్టేబుల్ సూరికి తన అన్న శివ శ్రీలంక జాఫ్నాలో ఓ తెగకు లీడర్‌గా ఉన్నాడని తెలుసుకుని అతన్ని తీసుకు రావడానికి, అక్కడ జరుగుతున్న మాఫియా గుట్టు బయట పెట్టడానికి స్పైగా వెళతాడు. ఈ నేపథ్యంలో సూరి తన అన్నను తిరిగి ఇండియాకు తీసుకు రాగలిగాడా లేదా, ఇంతకు అక్కడ జరిగే వ్యవహారం ఏంటి, స్పైగా ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చిందనే పాయింట్‌తో కథ నడుస్తుంది. ఇప్పుడీ సినిమా ఆగస్టు 27 బుధవారం నుంచి నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ స్ట్రీమింగ్ అవనుంది. థియేటర్‌లో మిస్సయిన వారు ఇప్పుడు ఎంచక్కా ఇంట్లోనే ఎంజాయ్ చేయవచ్చు.

# శ్రీనిధి శెట్టి హాట్ లుక్

శ్రీనిధి శెట్టి మోడల్ గా కెరీర్ మొదలుపెట్టి ఆతర్వాత మిస్ సుప్రనేషనల్ 2016 విజేత. ఈ ముద్దుగుమ్మ ప్రధానంగా కన్నడ, తెలుగు, తమిళ చిత్రాలలో నటిస్తుంది. 2015లో మిస్ కర్ణాటక , మిస్ బ్యూటిఫుల్ స్మైల్ టైటిళ్లను, 2016లో మిస్ సుప్రనేషనల్ ఇండియా టైటిల్‌ను గెలుచుకుంది. మిస్ సుప్రనేషనల్ 2016లో భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహించి, ఈ టైటిల్‌ను గెలుచుకున్న రెండో భారతీయురాలైంది. ఇక ముద్దుగుమ్మ 2018లో కన్నడ చిత్రం KGF: ఛాప్టర్ 1లో రీనా దేశాయ్ పాత్రతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రం పాన్-ఇండియా స్థాయిలో బ్లాక్‌బస్టర్ విజయం సాధించింది. KGF: ఛాప్టర్ 2 (2022)లో కూడా ఆమె నటనకు మంచి గుర్తింపు లభించింది.రీసెంట్ గా తెలుగులోకి అడుగుపెట్టింది. నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన హిట్ 3 సినిమాలో నటించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. అంతే కాదు ఈ సినిమా ఏకంగా రూ. 300కోట్లకు పైగా వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది.



# ఆర్చరీలో స్వర్ణ పతకం సాధించి చరిత్ర సృష్టించిన తెలంగాణ బిడ్డ

ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్స్ 2025లో అండర్-21 మహిళల కాంపౌండ్ విభాగంలో స్వర్ణ పతకం సాధించి చరిత్ర సృష్టించిన తెలంగాణకు చెందిన తానిపర్తి చికితను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేకంగా అభినందించారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన 20 ఏళ్ల చికిత, కెనడాలోని విన్నిపెగ్‌లో శనివారం జరిగిన టోర్నమెంట్‌లో ఈ ఘనత సాధించిన తొలి భారతీయ మహిళా ఆర్చర్‌గా నిలిచింది. ఆమె అద్భుత ప్రదర్శనతో సెమీఫైనల్స్‌లో స్పెయిన్‌కు చెందిన పౌలా డయాజ్ మొరిల్లాస్‌ను 142-133, ఫైనల్‌లో దక్షిణ కొరియాకు చెందిన పార్క్ యెరిన్‌ను 142-136 స్కోరుతో ఓడించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.